VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ మంగళవారం 18 ఆగస్టు 2026

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:06 సంచిక: 46

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా మండలస్థాయి ప్రజావాణి



## తెలంగాణలో సర్ జాబితా విడుదల

78.30 శాతం ఎన్యూమరేషన్ పత్రాలు స్వీకరణ

2.73 శాతం మంది చనిపోయినవారిగా గుర్తింపు

సుమారు 60 లక్షల మంది అనామలీస్ ఓటర్లు

ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు అభ్యంతరాల స్వీకరణ

అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాను విడుదల

హైదరాబాద్, ఆగస్ట్ 17 : తెలంగాణలో రాష్ట్ర ఎన్నికల సంఘం సర్ ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. సర్ పక్రియలో మొదటి భాగం పూర్తయిందని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 78.30 శాతం ఎన్యూమరేషన్ పత్రాలు

-మిగతా 2 లో..

## విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం

ఆరోగ్యశ్రీ కోసం రూ.2,600 కోట్లు ఖర్చు చేశాం

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి

విద్యా వ్యవస్థలో మార్పుల అవసరం ఉంది

గత పాలకులు టిమ్స్‌లకు కొబ్బరికాయలు కొట్టి వదిలేశారు

వచ్చే ఏడాదికల్లా అన్ని ఆస్పత్రులు ప్రారంభిస్తాం

కార్పోరేట్ స్థాయిలో ఆస్పత్రుల నిర్వహణ

సనత్ నగర్ టిమ్స్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ ప్రజా పాలనలో విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంతో పాటు, రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పేదల ఆరోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత 32 నెలల్లో ఆరోగ్యశ్రీ కోసం రూ.2,600 కోట్లు ఖర్చు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

హైదరాబాద్, ఆగస్ట్ 17 : ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండేలా ప్రభుత్వ ఆస్పత్రుల సామర్థ్యాన్ని మరింత పెంచుతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) ఆస్పత్రులు పేదలకు ఎంతో ఉపయోగపడతాయని సీఎం అన్నారు. గత పాలకులు టిమ్స్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులను మర్చిపోయారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో మూడు టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాన్ని వేగంగా చేపట్టామని తెలిపారు. అదే విధంగా వరంగల్‌లోనూ ఆస్పత్రి నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. 2027 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని

-మిగతా 2 లో..



## 22ఎ భూములపై ఆందోళన వద్దు

అధికారుల తప్పిదం వల్లనే ఇలా జరిగింది

అందుకు ప్రజలను క్షమాపణలు కోరుతున్నాం

నిషేధిత జాబితా నుంచి భూములను తొలగిస్తాం

టోల్‌ఫ్రీ నంబర్ 18005994788కు సంప్రదించాలి

ప్రజలను ఆఫీసులకు తిప్పే అధికారులపై చర్యలు తీసుకుంటాం

రెవెన్యూమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వివరణ

హైదరాబాద్, ఆగస్ట్ 17 : ప్రైవేటు వ్యక్తుల ఆస్తికి ఆటంకం కలిగించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రైవేటు భూమిని 22ఏలో పెట్టారంటూ మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల నుంచి 750 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో పొంగులేటి మాట్లాడుతూ..అధికారుల పొరపాటు వల్ల ఇలా జరిగిందన్నారు. 22ఏ భూములపై నాలుగు జిల్లాల్లోని

-మిగతా 2 లో..

## ఎన్‌టీఏలో 50 మందికి ఉద్వాసన

పరీక్షల నిర్వహణ వ్యవస్థలో దిద్దుబాటు చర్యలు

అధికారులతో మంత్రి ప్రల్హాద్ సమీక్ష

న్యూఢిల్లీ: ప్రతిష్టాత్మకమైన నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ ఉదంతం, లక్షలాది మంది విద్యార్థుల ఆందోళనలతో కేంద్ర విద్యా శాఖలో కదలిక మొదలైంది. కీలకమైన పరీక్షల నిర్వహణ బాధ్యతలు చూసుకునే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ)లో ముఖ్యమైన అధికారులు సహా మొత్తంగా ఇప్పటిదాకా 50 మంది సిబ్బందిని తొలగించినట్లు ఎన్‌టీఏ సోమవారం వెల్లడించింది. ఉన్నతావిద్యా విభాగ అధికారులతో నూతన విద్యామంత్రి ప్రల్హాద్ జోషి సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించిన సందర్భంగా ఎన్‌టీఏ

-మిగతా 2 లో..



## కళ్యాణ, షాదీముబారక్ కొనసాగుతుంది

గత ప్రభుత్వం పక్కాగా అమలు చేయలేదు

అందుకే కోర్టుల్లో కేసులు వచ్చాయి

దీనిపై డివిజన్ బెంచ్‌కు అప్పీల్ చేస్తున్నాం

ధర్నాలు చేసే వారు పథకలంఓ తప్పిదాలపై మాట్లాడాలి

మీడియా సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి

హైదరాబాద్, ఆగస్ట్ 17 : కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మి షాది, ముబారక్ గ్రీన్ చానెల్ ద్వారా నిధులు విడుదల చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కళ్యాణ లక్ష్మి పథకంపై వివరించారు. కళ్యాణ్ లక్ష్మీ పథకం పై ఇప్పటివరకు జారీ చేసిన 8 జీవోలను ఒక పిటిషన్ హైకోర్టులో వేసిందన్నారు. అందులో భాగంగా ఈ పథకాన్ని ఆపాలని హైకోర్టు మధ్యంతర ఆదేశాలకు ఇవ్వడం జరిగింది. దీనిపై డివిజనల్ బెంచ్ కు అప్పీల్‌కై వెళుతున్నాము. సానుకూల నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నాం అని మంత్రి తెలిపారు. ఈ పథంలోని లొసుగులు ఏదైనా ఉంటే అది గత ప్రభుత్వం 2014లో చేసిన పొరపాటు వల్ల తలెత్తినది. అప్పుడు సరైన రీతులో ఉత్తర్వులు ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి

-మిగతా 2 లో..

## డబ్బులు దండుకోవడానికే నిషేధిత జాబితా

ప్రజల్లో గందరగోళం రేపిన 22ఎ జాబితా

సీలింగ్ చట్టం ఎత్తేశాక మళ్లీ ఎందుకొచ్చింది

సిఎం రేవంత్ ఇల్లు జాబితాలో వచ్చాకనే చురుకు

పాలనపై పట్టు లేదనడానికి ఇదే పెద్ద నిదర్శనం

ప్రభుత్వ తీరుపై హరీష్ రావు ఆగ్రహం



రాష్ట్రంలో 22ఎ సెక్షన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా భూములను నిషేధిత జాబితాలో పెట్టి ప్రజలను తీవ్ర గందరగోళానికి, అయోమయానికి గురిచేస్తోందని.. బిఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. ఎవరి భూమి 22ఎలో ఉందో, ఎవరిది లేదో తెలియక రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారని మాజీ హరీశ్ రావు తెలిపారు.

హైదరాబాద్, ఆగస్ట్ 17 : తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 1999లోనే అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని రద్దు చేశారు. మన రాష్ట్రంలో 2008లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆ చట్టాన్ని పూర్తిగా ఎత్తేశారు. కానీ ఆనాడు సీలింగ్ పరిధి నుంచి బయటపడి, క్లియర్ అయిన భూములను కూడా ఈ ప్రభుత్వం ఇప్పుడు మళ్లీ తీసుకొచ్చి సీలింగ్ యాక్ట్ కింద 22ఎలో పెట్టడం ఏ రకమైన న్యాయం..ఈ ప్రభుత్వానికి కనీస అవగాహన, పాలనపై పట్టు లేదనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఏకంగా ఎయిర్‌పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు లాంటి ప్రభుత్వ భూములను కూడా 22ఎ నిషేధిత జాబితాలో పెట్టారంటే ఈ అధికారుల పనితీరు ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. హైదరాబాద్ నగరంలో లక్షలాది ప్రాపర్టీలను రాత్రికి రాత్రి ప్రొహిబిషన్ లిస్ట్‌లో చేర్చారు. శ్రీనగర్ కాలనీ సర్వే నంబర్ 8, 9లలో గత 20 ఏళ్లుగా ఇళ్లు కట్టుకుని ప్రశాంతంగా నివసిస్తున్న ప్రజల ప్రాపర్టీలను కూడా ఇప్పుడు 22ఎలో

-మిగతా 2 లో..




## బీహార్ ఆలయ తొక్కిసలాట ఘటన

ఏడుగురు మృతి

తొక్కిసలాటలో ఏడుగురు మృతి చెందడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.




## హిందూమతంపై అనుచిత వ్యాఖ్యలు కేసు నమోదు చేసిన బిజెపి నేతలు

## బెంగాల్ తారాపీఠ్ హోటల్‌లో మంటలు

మంటు క్షణాల్లో వ్యాపించడంతో ఏడుగురు మృతి

నిద్రలో ఉండగా తెల్లవారు జామున





## 22ఎ భూములపై ఆందోళన వద్దు

(మొదటిపేజీ తరువాయి)

అధికారులతో కలిసి చర్చించాం. గతంలో ఆ భూములు యూఎల్సీ జాబితాలో ఉన్నాయి. నిషేధిత జాబితాను అప్‌డేట్ చేయడంలో పొరపాటు జరిగిందన్నారు. అధికారుల తరఫున క్షమాపణలు కోరుతున్నానని మంత్రి అన్నారు. ప్రైవేట్ ఆస్తుల్ని 22ఏ జాబితా నుంచి త్వరలోనే తొలగిస్తాం. దీనికి సంబంధించి ఫిర్యాదులు ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 18005994788కు సంప్రదించాలన్నారు. భూములకు సంబంధించి అన్నీ సక్రమంగా ఉన్నవారు ఆందోళన చెందవద్దని పొంగులేటి అన్నారు. 22ఎ వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్షమాపణలు చెప్పారు. దీన్ని బూచిగా చూపి ప్రజలను ఆఫీస్‌ల చుట్టూ తిప్పితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ వ్యవహారంలో సత్వర కేసుల పరిష్కారం కోసం ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. జెన్యూన్ కేసుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 18005- 994788కి ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. మేడ్చల్ జిల్లాలో అత్యధికంగా 511 అప్లికేషన్లు, రంగారెడ్డి జిల్లాలో 146 అప్లికేషన్లు వచ్చాయి. హైదరాబాద్‌లో 49, సంగారెడ్డిలో 38 అప్లికేషన్లు వచ్చాయి. ప్రైవేటు భూమిని 22-ఎ కింద పెట్టారని 757 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇవన్నీ 22-ఎ జాబితాలోకి ఎందుకు వచ్చాయనే అంశంపై చర్చించాం. ప్రైవేటు ఆస్తుల యజమానులను ఇబ్బందిపెట్టాలనే ఉద్దేశం మాకు లేదు. గ్రౌండ్ రియాలిటీ ఎలా ఉందనే అంశంపై సమీక్షించాం. న్యాయంగా ఉన్నవాటిని త్వరలోనే నిషేధిత జాబితా నుంచి తొలగిస్తాం'.. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు. కోర్టులకు వెళ్లాల్సిన పనిలేదు. అధికారులకు అప్లికేషన్స్ ఇస్తే చాలని మంత్రి వివరించారు. న్యాయబద్ధమైన మీ ఆస్తులకు తొందరగా క్లియరెన్స్ లభిస్తుంది. ప్రజలు ఆందోళన చెందవద్దు. కొన్ని ప్రాంతాల్లో అధికారుల తప్పిదాలను గుర్తించాం. కోర్టు ఆదేశాలను ఆన్‌లైన్‌లో సబ్‌మిట్ చేయకపోవడం వల్లే సమస్య ఏర్పడింది. అధికారుల తప్పిదాలను సవరణ చేస్తున్నాం. నిజమైన కేసులు త్వరలోనే పరిష్కారం అవుతాయని అన్నారు.

## తెలంగాణలో సర్ జాబితా విడుదల

(మొదటిపేజీ తరువాయి)

అందినట్లు తెలిపారు. 2.73 శాతం మంది చనిపోయినవారిగా గుర్తించినట్లు సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. మరోవైపు సుమారు 60 లక్షల మంది అనామలీస్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అలాగే 32 లక్షల మంది ఓటర్లు మ్యాపింగ్ చేసుకోలేదని గుర్తించారు. ఈ నేపథ్యంలో సుమారు 92 లక్షల మందికి నోటీసులు జారీ చేయనున్నట్లు సుదర్శన్‌రెడ్డి తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు సంబంధిత పత్రాలను సమర్పించి తమ వివరాలను నిర్ధారించు కోవాలని సూచించారు. నోటీసులు అందుకున్న వారు వీలైనంత త్వరగా స్పందించాలని కోరారు. ఏ కారణంతో నోటీసు జారీ చేశామో స్పష్టంగా తెలియజేస్తామని సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఓటు తొలగింపుపై అభ్యంతరాలు ఉన్నవారు తమ అభ్యంతరాలను సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు అభ్యంతరాలు, సంబంధిత దరఖాస్తులను పరిశీలించనున్నట్లు సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. పరిశీలన ప్రక్రియ పూర్తయిన అనంతరం అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు తెలిపారు. సర్ ప్రక్రియను పూర్తి చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా 2 వేల మందికి పైగా అధికారులు పాల్గొంటారని సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. ఎవరి ఓట్లు అయినా లేకపోతే ఫారం 6ఏ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ముసాయిదా జాబితాను ఎన్నికల అధికారులు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

## జహీరాబాద్ పారిశ్రామిక స్మార్ట్ సిటీ

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి పీయూష్ గోయెల్ లు న్యూఢిల్లీ నుంచి నిర్వహించిన నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ వీడియో కాన్ఫరెన్సులో శ్రీధర్ బాబు సచివాలయం నుంచి వర్చువల్ గా పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పరిశ్రమల మంత్రులు ఈ వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్నారు. జహీరాబాద్ స్మార్ట్ సిటీలో పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభమైతే ప్రత్యక్షంగా, పరోక్షంగా రెండు లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని శ్రీధర్ బాబు వివరించారు. ఈ స్మార్ట్ సిటీలో భూమి రూపంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా 51 శాతం ఉండగా, కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి పనులకు నిధులు అందజేస్తోంది. ఇప్పటికే స్పెషల్ పర్పస్ వెహికల్ కు అభివృద్ధి ప్రణాళికను అందజేసినట్టు శ్రీధర్ బాబు తెలిపారు. ఇంజనీరింగ్, ప్రొక్యూర్ మెంట్, కన్ స్ట్రక్షన్ (ఇపిసి) పద్ధతిలో జరుగుతున్న పనులు ముందుగా నిర్ణయించిన సమయానికి పూర్తవుతాయిని శ్రీధర్ బాబు వెల్లడించారు. నీటి సరఫరా పనుల టెండర్ల పక్రియ పూర్తయిందని చెప్పారు. విద్యుత్తు సరఫరా పనులను కూడా గడువులోగా పూర్తి చేస్తామని వివరించారు. భవ్య పథకం కింద కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 100 ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల్లో నాలుగింటిని తెలంగాణాకు కేటాయించాలని మంత్రి పీయూష్ గోయెల్ ను కోరారు. వీడియో కాన్ఫరెన్సులో టిజిఐఐసి ఎండీ శశాంక, పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య, పరిశ్రమల కమిషనర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.




## ఎన్‌టీఏలో 50 మందికి ఉద్వాసన

(మొదటిపేజీ తరువాయి)

ఈ వివరాలను బహిర్గతంచేసింది. నీట్--యూజీలో ఇంగ్లిష్, కామర్స్, సోషియాలజీ సబ్జెక్ట్ పేపర్లలో తప్పులు దొర్లాయని ఫిర్యాదులు వెల్లువెత్తడంతో సెప్టెంబర్ 9 నుంచి మళ్లీ రీ--ఎగ్జామ్ నిర్వహిస్తామని ప్రకటన వెలువడిన మరుసటి రోజే ఉన్నతవిద్యాశాఖ కార్యదర్శి, ఎన్‌టీఏ డైరెక్టర్ జనరల్, ఇతర సీనియర్ ఉన్నతాధికారులతో మంత్రి ప్రల్హాద్ సమావేశమై పరీక్షల నిర్వహణలో సంస్కరణలపై కీలక ఆదేశాలిచ్చారు. ఎన్‌టీఏలో ఇకపై కొత్తగా చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్, చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్, సీఐఎస్ఓ, టెస్టింగ్ సెక్యూరిటీ జనరల్‌మేనేజర్, ఆర్ అండ్ డీ, సైకోమెట్రిక్స్‌లో జనరల్ మేనేజర్ తదితర కీలక పదవుల్లోకి అత్యంత వృత్తి నైపుణ్యమున్న వ్యక్తులను నియమించాలని నిర్ణయించారు. ఈ పదవుల్లోకి నియామక ప్రక్రియను ఆరంభించినట్లు విద్యాశాఖ తెలిపింది. ఈ వివరాలను విద్యాశాఖ తర్వాత తన 'ఎక్స్'ఖాతాలో పోస్ట్‌చేసింది. మూడు సబ్జెక్ట్ పరీక్ష ప్రశ్నాపత్రాల్లో చాలా తప్పులు దొర్లడం, అవే ప్రశ్నలు పదేపదే అడగడంతో విమర్శలు వెల్లువెత్తడంతో నష్టనివారణ చర్యల్లో భాగంగా 50 మందిని ఎన్‌టీఏ తొలగించిందని వార్తలొచ్చాయి.

# విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం

చెప్పారు. ప్రతి ఆరు నెలలకు ఒక ఆస్పత్రిని ప్రారంభించే దిశగా ప్రణాళిక రూపొందించామని సీఎం వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయిస్తోందని తెలిపారు. ఆస్పత్రుల నిర్మాణ పనులు వేగంగా, నాణ్యతతో పూర్తయ్యేలా ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణ చేపడుతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రజా ప్రభుత్వం వ్యవసాయం, మహిళా సంక్షేమంతో పాటు విద్య, వైద్యాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుందని, మన బిడ్డలను ప్రపంచంలోనే గొప్ప స్థానాల్లో చూడాలని నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకున్నాం అని సిఎం అన్నారు. నర్సింగ్ విద్యార్థులకు జర్మనీ, జపాన్ దేశాల్లోనూ అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈరోజుల్లో ప్రైవేటు వైద్యం అత్యంత ఖరీదుగా మారింది. అందుకే పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చేందుకు టిమ్స్ ను ప్రారంభించుకున్నాం. సీఎంఆర్ఎఫ్ కోసం రూ. 2526 కోట్లు ఖర్చు చేశాం. ఇప్పటి వరకు రూ. 5226 కోట్లు పేదల ఆరోగ్యం కోసం ఖర్చు చేశాం. రెండేళ్లలో రూ.21,800 కోట్లు వైద్య ఆరోగ్య శాఖ కోసం ఖర్చు చేశాం. ఉస్మానియా ఆసుపత్రి శిథిలావస్థకు చేరితే,. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు కొత్త ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించాలని ప్రయత్నించలేదు. టిమ్స్ ఆసుపత్రులు, వరంగల్ ఆసుపత్రికి కేవలం టెంకాయకొట్టి వదిలేశారు మేం అధికారంలోకి వచ్చాక సనత్ నగర్, ఎల్బీ నగర్, అల్వాల్ టిమ్స్, వరంగల్ ఆసుపత్రులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నాం అని సిఎం వివరించారు. ఇవన్నీ పూర్తయితే 10 వేల పడకల ఆసుపత్రులు అందుబాటులోకి వస్తాయి.2027, డిసెంబర్ 9 వరకు ఉస్మానియా, ఎల్బీ నగర్, అల్వాల్, వరంగల్ ఆసుపత్రులను పూర్తి చేస్తాం. ఒక్కో ఆసుపత్రికి ఒక్కో డైరెక్టర్ ను నియమించి పర్యవేక్షిస్తాం కార్పొరేట్ తరహాలో ఆసుపత్రుల నిర్వహణ ఉండేలా చర్యలు తీసుకుంటాం. ఆసుపత్రికి వచ్చే రోగుల అటెండెంట్ లు ఉండేదుకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేస్తాం.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అదనంగా సమయాన్ని కేటాయించే సూపర్ స్పెషాలిటీ వైద్యులకు ప్రోత్సహకాలను అందిచేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నానని అన్నారు. మేం టిమ్స్ ను ప్రారంభిస్తామని చెప్పగానే కొందరు పగటి వేషగాళ్లల్లా వచ్చి తిరిగి



పోతున్నారు.కేటీఆర్ వచ్చి ఇది తామే కట్టామని చెప్పి వెళ్లారు. వెనక ఉన్న మెంటల్ హాస్పిటల్ కు వెళ్లి పేషంట్లకు టిమ్స్ లు కట్టింది నేనే నన్ను గుర్తుపట్టలేదా అని కేటీఆర్ అడిగాడట.అక్కడ ఉన్న రోగి ఊకో బిడ్డా నేను కూడా మొదట్లో అలాగే మాట్లాడేవాడిని.. రాను రాను వాడే తగ్గిపోతది అని చెప్పాడట.. మీరు కడితే పదేళ్లలో ప్రారంభించడానికి సమయం దొరకలేదా? మీ కుటుంబమే అధికారంలో వున్నపుడు ఎందుకు రిబ్బన్ కట్ చేయలేదు. మీరు ఎర్రవెల్లి, జన్వాడ, మొయినాబాద్, శంకర్ పల్లి ఫామ్ హౌసులు నిర్మించుకునేందుకు ఒక్క క్షణం కూడా ఆలస్యం కానివ్వలేదు. కానీ పేదలకు వైద్యం అందించే ఆసుపత్రులు పూర్తి చేయాలని ఆలోచన రాలేదా..ఇకనైనా ఆత్మ పరిశీలన చేసుకోండి..నియోజకవర్గానికో పది, 20 కోట్లు ఖర్చు చేసి సేవ చేస్తే మీ పాపాలు కొంతైనా తగ్గుతాయని అన్నారు. కెసీఆర్, కేటీఆర్ 2034 వరకు మారకూడదని, ఇలాగే ఉండాలని కోరుకుంటున్నా.వాళ్లు అబద్దాలు చెప్పడం మాననంత కాలం నేను ఇలాగే నిజాలు చెబుతూనే ఉంటానని అన్నారు. కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల భద్రత, రక్షణ, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం

**ఏకీకృత వ్యవస్థగా 'తెలంగాణ సేఫ్' తీసుకొచ్చాం**

**ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ స్పష్టీకరణ**

**హైదరాబాద్,ఆగస్ట్17 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యతలను, ప్రజారోగ్య పరిరక్షణ దిశగా తీసుకున్న నూతన నిర్ణయాన్ని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల భద్రత, రక్షణ, సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి అంశంలోనూ చట్టం ప్రకారమే పాలన సాగిస్తూ, ప్రజలకు సంపూర్ణ జవాబుదారీతనంతో సేవలు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన సంకల్పమని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో ఆహార పదార్థాలు, నిత్యవసర ఔషధాల నాణ్యతను, భద్రతను పర్యవేక్షించేందుకు ఏకీకృత వ్యవస్థగా 'తెలంగాణ సేఫ్' తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్ ను అమలులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు వేర్వేరుగా ఉన్న ఆహార భద్రత, ఔషధ నియంత్రణ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి, ప్రజారోగ్య పరిరక్షణకు ఈ నూతన అథారిటీ ద్వారా కఠిన ప్రమాణాలు అమలు చేయనున్నట్లు తెలియజేశారు. దీని ద్వారా మార్కెట్లో లభించే ఆహార పదార్థాల్లో కల్తీని నిరోధించడం, నకిలీ , ప్రమాదకర మందుల విక్రయాలకు అడ్డుకట్ట వేయడం సాధ్యమవుతుంది. క్షేత్రస్థాయిలో తనిఖీలు పెరిగి, నాణ్యతా ప్రమాణాలు పాటించని వారిపై తక్షణ చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వీలవుతుంది. ఫలితంగా పౌరులకు సురక్షితమైన ఆహారం, సమర్థవంతమైన మందులు అందుబాటులోకి వచ్చి, ప్రజారోగ్యానికి సంపూర్ణ భద్రత చేకూరుతుంది. నాణ్యమైన ఆహారం, సురక్షితమైన మందులు అందించడమే లక్ష్యంగా పనిచేసే సేవలను ఉపయోగించుకుంటూ, ఆరోగ్యవంతమైన, సురక్షితమైన తెలంగాణ నిర్మాణంలో రాష్ట్ర పౌరులందరూ భాగస్వాములు కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

## డబ్బులు దండుకోవడానికే నిషేధిత జాబితా

(మొదటిపేజీ తరువాయి)

పెట్టడం దుర్మార్గం. 30 ఏళ్ల క్రితం కొనుక్కున్న అపార్ట్‌మెంట్ కూడా నిషేధిత జాబితాలో పెడితే ఆ ప్రజలు ఇప్పుడు ఎక్కడికి పోవాలని హరీశ్ రావు ప్రశ్నించారు. తమ ప్రాపర్టీ 22ంలో ఉందన్న విషయం చాలామంది సామాన్యులకు తెలియడం లేదు. తీరా రిజిస్ట్రేషన్ కోసం చలాన్లు కట్టి, డబ్బులు చెల్లించిన తర్వాత.. చివర్లో మీ భూమి 22ఎ లో ఉందని చెప్పి రిజిస్ట్రేషన్ ఆపేస్తున్నారు. పైగా రిజిస్ట్రేషన్ కోసం కట్టిన చలాన్ డబ్బులు కూడా వాపస్ ఇవ్వకుండా ప్రభుత్వం ప్రజల సొమ-మ్మను నిలువునా దోచుకుంటోందని మండిపడ్డారు. గతంలో ప్రభుత్వం నుంచి అధికారికంగా ఔక్షఅ వచ్చిన భూములకు బ్యాంకులు కూడా లోన్లు ఇచ్చాయి. ఇప్పుడు అవే భూములను తీసుకొచ్చి 22ఎ లో పెట్టడంతో అటు ప్రజలు, ఇటు బ్యాంకులు ఇద్దరూ ఆగం అవుతున్నారు. బంజారాహిల్స్ హౌసింగ్ సొసైటీ లాంటి ప్రాంతాలను సైతం ప్రొహిబిషన్ లో పెట్టారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు హరీశ్ రావు. 22ఎ అనేది ఈ ప్రభుత్వానికి ప్రజలను అడ్డగోలుగా దోచుకునే ఒక ఆయుధంగా మారిందన్నారు. రెవెన్యూ శాఖలో ఏ పని కావాలన్నా, 22ం నుంచి భూమిని బయటకు తీయాలన్నా 30 శాతం కమిషన్ ఇవ్వాలనేది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం. 30 శాతం కమిషన్ లేనిదే రెవెన్యూ శాఖలో ఒక్క ÷ల్ కూడా కదలడం లేదు. చివరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు కూడా 22ఎ ప్రొహిబిషన్ లిస్ట్‌లో ఉందంటే ఆశ్చర్యం కలుగుతోంది. తన సొంత ఇంటికి సెగ తగిలే సరికి ప్రభుత్వంలో హడావిడి మొదలైందన్నారు హరీశ్ రావు. మీకు చురుకు తగిలితేనే కానీ సామాన్యుల బాధలు పట్టవా.. ? స్వయంగా ముఖ్యమ ంత్రి పరిస్థితే ఇలా ఉంటే, ఇక రాష్ట్రంలో సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి..? వాళ్ల గోడు ఎవరు వినాలి. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉంది ఈ ప్రభుత్వ తీరని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. ముందు అడ్డగోలుగా భూములను 22ఎలో వేయడం, ఆ తర్వాత దాన్ని సరిచేయడానికి జీవోలు తెస్తాం, రివ్యూలు చేస్తాం అని డ్రామాలు ఆడటం ఎందుకు.. తప్పు జరిగినప్పుడు తక్షణమే ఆ భూములను 22ం నుంచి తొలగించాలి కానీ.. ఈ రివ్యూల పేరుతో కాలయాపన చేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏంటి..? కమిషన్ల కోసమేనా..? అసలు ఈ ప్రాపర్టీలను అందులో ఎవరు పెట్టారు? కమిషన్లు తీసుకుని ఎవరు తొలగిస్తున్నారు..? దీనిపై తక్షణమే విచారణ జరగాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 7, 2023 నుంచి భూములను ప్రొహిబిషన్ లిస్ట్ లో పెట్టిన వివరాలు ప్రభుత్వం వెంటనే వైట్ పేపర్ విడుదల చేసి నిజాలను ప్రజల ముందు ఉంచాలి. అప్పటిలోగా ఈ ఆస్తులన్నింటినీ దాని పరిధి నుంచి మినహాయించాలన్నారు.

## కళ్యాణ, షాదీముబారక్ కొనసాగుతుంది

(మొదటిపేజీ తరువాయి)



ఉండేది కాదన్నారు. తమ ప్రభుత్వం త్వరలో గత ప్రభుత్వం చేసిన అన్ని తప్పిదాలను సరిచేసి ఈ పథకం కొనసాగేలా చేస్తామన్నారు. గత ప్రభుత్వం పథకం లోప భూయిష్టమైన జీవోలు ఇవ్వడం వల్లే ఈ పథకం ఇలా అయిందన్నారు. కౌంటర్ ఫైల్ చేయడానికి అధికారుల లోపమా లేదా ప్రభుత్వంలో న్యాయపరమైన అంశాలు చూసే వారి లోపమా అని విచారణ చేస్తున్నాం.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ ప్రజలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లు పేద కుటుంబాలకు అండగా నిలిచిన సంక్షేమ పథకాలని అన్నారు. పేదింటి ఆడబిడ్డ వివాహ సమయంలో కుటుంబంపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించడమే ఈ పథకాల ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఈ పథకాలను గత ప్రభుత్వం ప్రారంభిం చింది. రాజకీయాలకు అతీతంగా పేదల ప్రయోజనం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోంది. పేదలకు నష్టం కలగకుండా న్యాయపరంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను ప్రభుత్వం వినియోగిస్తుంది. రాజకీయ పిటిషన్లు పై ఈ పథకం ఎందుకు కొనసాగిస్తున్నారు అని స్టే ఇచ్చింది.. పథకాన్ని ఎత్తివేయలేదు..ఇది గత ప్రభుత్వ పథకం దీనిని ఎత్తివేయాలని మేము ఆలోచన చేయలేదు. గతంలో నిధులు కేటాయింపులకు సంబంధించిన ఇబ్బంది ఉన్న మేము వచ్చిన తర్వాత గ్రీన్ చానెల్ ద్వారా నిధులు విడుదల చేసాం. వాళ్లు చేసిన అప్పులు.. దానిని తొలగించడానికి నిధుల సకాలంలో విడుదల చేయడానికి వ్యవస్థ ఏర్పాటు చేయలేదు.. పేద ల పిల్లల వివాహాలకు సామాజికంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి ప్రభుత్వం బాసటగా ఉండాలని ప్రభుత్వం భావిస్తుంది. 12 తారీకు స్టే విధించింది.. వచ్చే నెల 9 వరకు అవకాశం ఉన్నప్పటికీ అప్పటి వరకు వెయిట్ చేయకుండా కోర్టులో స్టే తొలగించడానికి ముందుకు పోయాం.. రోడ్ల మీద నిరసనలు చేస్తున్న నాయకులకు చెప్తున్న మీరు చేసిన జీవోల వల్లే పథకానికి ఈ పరిస్థితి వచ్చింది. అయినా మేము కొనసాగిస్తున్నాం అన్నారు. బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని అన్నారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి, పీసీసీ,మంత్రులు ,ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు , ఎంపీలు, ప్రజా ప్రతినిధులు ,బలహీన వర్గాల నాయకులు ,కుల సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మొన్ననే ట్యాంక్ బండ్ పక్కన సామాజిక ఉద్యమ నాయకుడు మహాత్మా జ్యోతిబాపూలే సావిత్రి బాయ్ పూలే విగ్రహావిష్కరణ చేసుకున్నామని మంత్రి వివరించారు.



## రాష్ట్ర వ్యాప్తంగా మండలస్థాయి ప్రజావాణి

(మొదటిపేజీ తరువాయి)

సోమవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. రాష్ట్రంలోని మొత్తం 565 మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో మండల స్థాయి ప్రజావాణి నిర్వహించగా, సంగారెడ్డి జిల్లాలోని జిన్నారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 566 మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహించినట్లయిందని ప్రజావాణి రాష్ట్ర ఇంచార్జ్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి కే. విద్యాసాగర్ తెలిపారు. మండల స్థాయి ప్రజావాణికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుంచి మొత్తం 5,410 వినతులు (పిటిషన్లు) అందాయి. ప్రజలు తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి నేరుగా తీసుకువచ్చి, వాటి పరిష్కారం కోసం వినతులను సమర్పించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని అధికారులు స్వీకరించి, సమస్య స్వభావాన్ని పరిశీలించి, సంబంధిత శాఖల ద్వారా పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకునే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ప్రజావాణి కోసం అధికారులు శాఖ వారిగా డెస్క్ లు, హెల్ప్ డెస్క్ ను, మంచినీటి సౌకర్యాలు కల్పించారు. మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాలకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 10,753 మంది అధికారులు హాజరయ్యారు. ప్రజలు సమర్పించిన వినతులను నేరుగా స్వీకరించడంతో పాటు, ఆయా సమస్యలకు సంబంధించిన వివరాలను తెలుసుకుని పరిష్కారానికి అవసరమైన చర్యలపై అధికారులు దృష్టి సారించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక జిల్లాకు సగటున 164 వినతులు అందాయి. జిల్లాల వారీగా అత్యధికంగా వినతులు అందిన జిల్లాగా కరీంనగర్ జిల్లా నిలిచింది. కరీంనగర్ జిల్లాలో మొత్తం 704 వినతులు స్వీకరించబడ్డాయి. అలాగే, ఒక మండలానికి సగటున అత్యధిక వినతులు అందిన జిల్లాగా కూడా కరీంనగర్ జిల్లా ముందంజలో ఉంది. కరీంనగర్ జిల్లాలో ఒక్కో మండలానికి సగటున 47 వినతులు అందాయి. మండల స్థాయిలోనే ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించడం ద్వారా సమస్యల పరిష్కార పక్రియను ప్రజలకు మరింత చేరువ చేయడం సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా లేదా రాష్ట్ర స్థాయి కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానిక స్థాయిలోనే సంబంధిత అధికారులకు తమ సమస్యలను వివరించే అవకాశం మండల స్థాయి ప్రజావాణి ద్వారా లభించింది. ÷-రజల నుంచి వచ్చిన వినతులను సంబంధిత శాఖలకు పంపించి, వాటిని పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోనున్నారు. మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి, అధికారుల నుంచి విశేష స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి వినతులు సమర్పించగా, అధికారులు కూడా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేశారు. కొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా 566 మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడి, 5,410 వినతులు స్వీకరించబడ్డాయి. ప్రజలు మరియు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.

# ఖతార్‌లో తెలుగు సంఘాలు చాటిన మానవత్వం.




## మరణించిన మల్లేశ్ సుంకరి కుటుంబానికి రూ.11,19,970 ఆర్థిక సహాయం.

## మృతదేహాన్ని స్వగ్రామానికి పంపించేందుకు సమష్టి కృషి.

## కుమార్తె వివాహ నేపథ్యంలో కుటుంబానికి అండగా...

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

జిల్లాలోని కొత్తపేట గ్రామానికి చెందిన మల్లేశ్ సుంకరి జూలై 23న ఖతార్‌లో గుండెపోటుతో మృతి చెందారు. ఉపాధి కోసం విదేశాలకు వెళ్లిన ఆయన అకస్మాత్తుగా ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గద్దె భూమన్న, తెలంగాణ ప్రజా సమితి ఖతార్ అధ్యక్షుడు గద్దె శ్రీనివాస్ స్పందించారు. మల్లేశ్ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పడంతోపాటు, మృతదేహాన్ని ఖతార్ నుంచి స్వగ్రామానికి పంపించేందుకు అవసరమైన ఏర్పాట్లపై దృష్టిసారించారు. సంబంధిత వ్యక్తులు, సంఘాల ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ మృతదేహం కొత్తపేట గ్రామానికి చేరేలా చర్యలు చేపట్టారు.మల్లేశ్ కుమార్తె వివాహం కొద్ది రోజుల్లోనే జరగనున్న విషయం తెలుసుకున్న గద్దె భూమన్న, గద్దె శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలని నిర్ణయించారు. ఖతార్‌లోని తెలుగు సంఘాల ప్రతినిధులతో మాట్లాడి, బాధిత కుటుంబానికి తమవంతు సహాయం అందించాలని కోరారు.వారి విజ్ఞప్తికి ఖతార్‌లోని తెలుగు సంఘాలు, తెలుగు ప్రజలు, దాతలు స్పందించారు. ఆంధ్ర కళా వేదిక ఆధ్వర్యంలో పెద్ద మొత్తంలో విరాళాలు సేకరించారు. ఆ సంస్థ అధ్యక్షుడు రమణయ్య, మేనేజ్‌మెంట్ సభ్యులు సహాయక కార్యక్రమంలో భాగస్వాములై కుటుంబానికి అండగా నిలిచారు. తెలుగు సంఘాలు, వాటి కార్యవర్గ సభ్యులు, దాతలు, శ్రేయోభిలాషుల సహకారంతో మొత్తం రూ. 11,19,970 సేకరించారు. ఖతార్‌లో సేకరించిన ఈ మొత్తాన్ని మల్లేశ్ సుంకరి కుటుంబానికి అందజేశారు. కుమార్తె వివాహం సమీపిస్తున్న సమయంలో అందిన ఈ సహాయం కుటుంబానికి ఆర్థికంగా కొంత భరోసా కల్పించింది. ఈ సేవా కార్యక్రమంలో రాధిక, సాయి, యెముల అందించిన సహకారం ముఖ్యమైనదని నిర్వాహకులు తెలిపారు. విరాళాల సేకరణతోపాటు అవసరమైన ఏర్పాట్లు, సమన్వయంలో మంద లక్ష్మణ్, అజ్జం నవీన్, నల్లవల్లి మోహన్, ఎలిశెట్టి రమేష్ కృషి చేశారు.బాధిత కుటుంబానికి సహాయం అందించేందుకు ముందుకొచ్చిన ఆంధ్ర కళా వేదిక అధ్యక్షుడు రమణయ్య, మేనేజ్‌మెంట్ సభ్యులు, తెలంగాణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు షోయెబ్, కమిటీ సభ్యులు, తెలంగాణ గల్ఫ్ సమితి అధ్యక్షుడు మధు, మేనేజ్‌మెంట్ సభ్యులకు గద్దె భూమన్న, తెలంగాణ ప్రజా సమితి ఖతార్ అధ్యక్షుడు గద్దె శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# ముసాయిదా ఓటరు జాబితా విడుదల.

**సెప్టెంబర్ 16లోగా క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, మార్పులు, సవరణలకు దరఖాస్తు చేసుకోవాలి.**
**జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా.**

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, ఆగస్టు 17 :**



ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా నిజామాబాద్ జిల్లా ముసాయిదా ఓటరు జాబితాను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేష్ మిశ్రా సోమవారం విడుదల చేశారు. ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు, ఇతర వివరాలను ప్రతి అర్హత కలిగిన ఓటరు పరిశీలించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఓటరు జాబితాలో పేరు లేకపోయినా, వివరాల్లో తప్పులు ఉన్నా లేదా మార్పులు, సవరణలు అవసరమైనా సెప్టెంబర్ 16, 2026లోగా సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించి నిర్ణీత విధానంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఎస్ఐఆర్ - 2026 ప్రక్రియకు పూర్వం 14,39,734 మంది ఓటర్లు ఉండగా, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తరువాత 17-08-2026 నాటికి జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ముసాయిదా జాబితా ప్రకారం మొత్తం 12,28,064 మంది ఓటర్లు ఉన్నారని వివరించారు. వీరిలో 5,83,035 మంది పురుషులు, 6,44,987 మంది మహిళలు, 42 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారని అన్నారు.

**ముసాయిదా జాబితా ప్రకారం నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు:**

ఆర్మూర్ : 1,89,457
బోధన్ : 1,95,344
బాన్సువాడ: 1,76,449
నిజామాబాద్ అర్బన్ : 2,24,979
నిజామాబాద్ రూరల్ : 2,33,578
బాల్కొండ : 2,08,257

**అర్హత కలిగిన ప్రతి ఓటరు ముసాయిదా జాబితాలో పేరు పరిశీలించుకోవాలి**

అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, అనర్హుల పేర్లు లేకుండా పారదర్శకమైన, తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించడమే లక్ష్యంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ భవేష్ మిశ్రా స్పష్టం చేశారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు ముసాయిదా జాబితాలో పేరు పరిశీలించుకోవాలని సూచించారు. పేరు లేని అర్హత కలిగిన వ్యక్తులు, అలాగే ఓటరు వివరాల్లో మార్పులు లేదా సవరణలు కోరుకునే వారు నిర్ణీత గడువులోగా క్లెయిమ్‌లు, అభ్యంతరాలు లేదా సవరణలకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ముసాయిదా ఓటరు జాబితాపై అందిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి తుది ఓటరు జాబితా రూపొందిస్తామని తెలిపారు.

# నాగుల పంచమి వేళ వారాహి ఆలయంలో భక్తుల సందడి



## స్వయంభువుగా వెలసిన పుట్ట వద్ద ప్రత్యేక పూజలు

## భక్తులకు ఉచితంగా ఆవుపాల పంపిణీ

## పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్:**



నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని అమ్మ వెంచర్‌లో గల శ్రీ వారాహి దేవాలయ ప్రాంగణం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ ప్రాంగణంలో స్వయంగా వెలసినట్లు భక్తులు విశ్వసించే పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే నగరంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నాగదేవతకు పూజలు నిర్వహించి పుట్టలో ఆవుపాలు సమర్పించారు.

నాగుల పంచమి సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా ఆవుపాలు పంపిణీ చేశారు. ఆర్ఆర్ చౌరస్తా వద్ద పెట్రోల్ బంక్ సమీపంలో కూడా భక్తులకు పాల పంపిణీ చేపట్టారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకున్న భక్తులు నాగదేవతను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దీంతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

**వారాహి ఆలయానికి ప్రత్యేక విశిష్టత: మంచాల జ్ఞానేందర్..**

వారాహి దేవాలయ ప్రాంగణంలోని పుట్టకు ప్రత్యేకమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉందని తెలిపారు. నాగుల పంచమి రోజున భక్తిశ్రద్ధలతో నాగదేవతను పూజించి పుట్టలో పాలు సమర్పిస్తే సంతానం లేని దంపతులకు సంతాన భాగ్యం కలుగుతుందనే విశ్వాసం భక్తుల్లో చాలా కాలంగా కొనసాగుతోందన్నారు.

ప్రతి ఏడాది నాగుల పంచమి రోజున పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి వచ్చి పూజలు నిర్వహిస్తారని, ఈ ఏడాది కూడా భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ తరపున ఉచిత ఆవుపాలను అందించినట్లు తెలిపారు. భక్తుల నుంచి విశేష స్పందన లభించిందని, నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి నాగదేవతను దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు.

# 19 న "చలో విద్యుత్ సౌదా".. పోస్టర్లు ఆవిష్కరణ.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**



సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 19 న చలో విద్యుత్ సౌదా మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ రఘునందన్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా జేఏసీ నాయకులు చలో విద్యుత్ సౌదా మహా ధర్నా పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ మాట్లాడుతూ, విద్యుత్ ఉద్యోగుల చలో విద్యుత్ సౌదా మహా ధర్నా కార్యక్రమానికి ప్రతి ఒక్కరు కూడా హాజరు కావాలని పిలుపునిచ్చారు. పెన్షనర్లకు సంబంధించిన పిఆర్సి 26 వేతన కమిటీ ఏర్పాటు చేయాలని, యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో ప్రైవేటీకరణను ఆర్టిజన్లకు ఏపీ ఎస్సీబీ రూల్స్ అమలు చేయాలని, 1999 నుండి 2004 ఉద్యోగులకు జిపిఎఫ్ టు ఈపీఎఫ్ పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని, ఖాళీగా ఉన్నా పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, మహారాష్ట్ర మోడల్ ప్రకారం రైతు డిస్కౌంట్ ఏర్పాటు చేయాలని, సాధారణ బదిలీలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు చైర్మన్ రఘునందన్, ప్రధాన కార్యదర్శి పి గంగాధర్, కన్వీనర్ ప్రసాద్ రెడ్డి, జి శ్రీనివాస్, తోట రాజశేఖర్ ,రాజేందర్‌రెడ్డి, గంగారాం నాయక్ పిరాజి చంద్రశేఖర్, నరేష్ రాజేందర్ గౌడ్, జిల్లాలోని అన్ని డివిజన్ల చైర్మన్లు, జనరల్ సెక్రెటరీలు, కన్వీనర్లు, కో కన్వీనర్ మరియు అన్ని డివిజన్ ల నాయకులు పాల్గొన్నారు.

# బీహార్ ఆలయ తొక్కిసలాట ఘటన

**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ: బిహార్ లఖిసరాయ్‌లోని అశోక్ ధామ్ ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతికి గురయ్యారు. తొక్కిసలాటలో ఏడుగురు మృతి చెందడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని పోస్టు చేశారు. బిహార్‌లోని లఖిసరాయ్‌లో జరిగిన తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచివేసింది. ఈ దుఃఖ సమయంలో మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను. బాధితులకు స్థానిక యంత్రాంగం సహాయం అందిస్తోంది' అని ప్రధాని మోదీ అన్నారు. మరోవైపు, బాధితులకు బిహార్ ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ప్రమాదం గురించిన వివరాలను లఖిసరాయ్ జిల్లా మేజిస్ట్రేట్ శైలేంద్ర కుమార్ వెల్లడించారు. శ్రావణ మాసం సందర్భంగా జలాభిషేకం చేసేందుకు వేలాది మంది భక్తులు అశోక్ ధామ్ ఆలయానికి చేరుకున్నట్లు తెలిపారు. దర్శనం కోసం మహిళలు, పురుషులు రెండు క్యూ లైన్లలో నిలబడి ఉండగా.. పురుషుల క్యూ లైన్‌కు సమీపంలో విద్యుత్ స్తంభం అకస్మాత్తుగా కూలిపోయిందన్నారు. స్తంభానికి ఉన్నది కేబుల్ వైర్ అయినప్పటికీ.. విద్యుత్ వైర్ అనే పుకారు క్షణాల్లో వ్యాపించిందని పేర్కొన్నారు. దీంతో తొక్కిసలాట జరిగిందని తెలిపారు. రెండు నిమిషాల వ్యవధిలో ఏడుగురు మృతి చెందగా.. దాదాపు 12 మందికి పైగా గాయపడినట్లు జిల్లా మేజిస్ట్రేట్ పేర్కొన్నారు. బాధితులను వెంటనే చికిత్స నిమిత్తం సదర్ ఆస్పత్రికి తరలించినట్లు వెల్లడించారు. మృతులు, గాయపడిన వారి వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు.

# బెంగాల్ తారాపీఠ్ హోటల్‌లో మంటలు

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ లోని బీర్‌భూమ్ జిల్లా తారాపీఠ్‌లో ఒక హోటల్‌లో మంటలు చెలరేగడంతో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. సోమవారం తెల్లవారుజామున గ్రౌండ్‌ఫ్లోర్‌లోని హోటల్ రిసెప్షన్‌లో ఈ మంటలు మొదలయ్యాయి. క్షణాల్లోనే భవనమంతా వ్యాపించాయి. అప్పుడు అతిథులంతా నిద్రలో ఉన్నారు. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. ఓ నాలుగు అంతస్తుల హోటల్ భవనంలో ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగి ఏడుగురు సజీవ దహనం కాగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈరోజు తెల్లవారుజామున సుమారు 4 గంటల ప్రాంతంలో హోటల్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఏసీ యూనిట్లలో సాంకేతిక లోపం కారణంగా మంటలు వ్యాపించాయి. భారీగా మంటలు చెలరేగడంతో గ్రౌండ్ ఎ÷-లోర్ మొత్తం క్షణాల్లోనే పొగ అలుముకుంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న సహాయక బృందాలు.. స్థానికులతో కలిసి రక్షణ చర్యలు చేపట్టారు. ÷ర్ ఇంజిన్లతో మంటలను అదుపు చేసి మృతులను, గాయపడిన వారిని రాంపూర్‌హాట్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా, బాధితులంతా ప్రసిద్ధ కాళీ ఆలయాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులుగా తెలుస్తోంది. అగ్నిప్రమాద ఘటనపై కోల్‌కతాకు చెందిన ఓ బాధిత మహిళ అతిథి స్పందించారు. హోటల్ మొత్తం పొగతో నిండిపోయిందని, దాని వల్ల చాలా మంది తప్పించుకోలేక పోయారని తెలిపారు. అలాగే, పలువురు శ్వాస తీసుకోవడంలోనూ ఇబ్బంది పడ్డారని వెల్లడించారు. బయటకు వచ్చేందుకు దారీ కనిపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు, ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హోటల్‌లో కనీస అగ్నిమాపక భద్రతా చర్యలు లేవని ప్రాథమిక దర్యాప్తులో తేల్చారు. ÷ర్ అలారం కూడా పనిచేయలేదని పేర్కొన్నారు. బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# హిందూమతంపై అనుచిత వ్యాఖ్యలు

**కేసు నమోదు చేసిన బిజెపి నేతలు**

హైదరాబాద్: ప్రముఖ నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్‌కు షాక్ తగిలింది. ఈ మేరకు బోరబండ పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకులు ఆమెపై కేసు నమోదు చేశారు. హిందూమతంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె వ్యాఖ్యలు కోట్లాదిమంది హిందువుల మనోభావాలను దెబ్బతీశాయంటూ ఫిర్యాదులో తెలిపారు. సోషల్ మీడియాలో మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అనసూయకు బీజేపీ నేతలు వార్నింగ్ ఇచ్చారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసిన అనసూయపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 'జై శ్రీరామ్' ముసుగులో కొందరు దాడులకు దిగుతున్నారంటూ అనసూయ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ పోలీస్ కేసుపై తగ్గేదేలేదని అనసూయ అంటున్నారు. తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని ఆమె స్పష్టం చేశారు. తన వ్యాఖ్యలతో దొంగలంతా బయటకు వస్తున్నారని.. ఈ విమర్శకులకు అనసూయ కౌంటర్ ఇచ్చారు.ద

# రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా మండలస్థాయి ప్రజావాణి

హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం విజయవంతమైంది. ప్రజల సమస్యలను వారి మండల స్థాయిలోనే నేరుగా స్వీకరించి, వాటికి పరిష్కారం చూపించాలనే ఉద్దేశంతో రాష్ట్రంలోని అన్ని మండలాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. రాష్ట్రంలోని మొత్తం 565 మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో మండల స్థాయి ప్రజావాణి నిర్వహించగా, సంగారెడ్డి జిల్లాలోని జిన్నారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 566 మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహించినట్లయిందని ప్రజావాణి రాష్ట్ర ఇంచార్జ్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి కే. విద్యాసాగర్ తెలిపారు. మండల స్థాయి ప్రజావాణికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుంచి మొత్తం 5,410 వినతులు (పిటిషన్లు) అందాయి. ప్రజలు తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి నేరుగా తీసుకువచ్చి, వాటి పరిష్కారం కోసం వినతులను సమర్పించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని అధికారులు స్వీకరించి, సమస్య స్వభావాన్ని పరిశీలించి, సంబంధిత శాఖల ద్వారా పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకునే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ప్రజావాణి కోసం అధికారులు శాఖ వారిగా డెస్క్ లు, హెల్ప్ డెస్క్ ను, మంచినీటి సౌకర్యాలు కల్పించారు. మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాలకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 10,753 మంది అధికారులు హాజరయ్యారు. ప్రజలు సమర్పించిన వినతులను నేరుగా స్వీకరించడంతో పాటు, ఆయా సమస్యలకు సంబంధించిన వివరాలను తెలుసుకుని పరిష్కారానికి అవసరమైన చర్యలపై అధికారులు దృష్టి సారించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక జిల్లాకు సగటున 164 వినతులు అందాయి. జిల్లాల వారీగా అత్యధికంగా వినతులు అందిన జిల్లాగా కరీంనగర్ జిల్లా నిలిచింది. కరీంనగర్ జిల్లాలో మొత్తం 704 వినతులు స్వీకరించబడ్డాయి. అలాగే, ఒక మండలానికి సగటున అత్యధిక వినతులు అందిన జిల్లాగా కూడా కరీంనగర్ జిల్లా ముందంజలో ఉంది. కరీంనగర్ జిల్లాలో ఒక్కో మండలానికి సగటున 47 వినతులు అందాయి. మండల స్థాయిలోనే ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించడం ద్వారా సమస్యల పరిష్కార ప్రక్రియను ప్రజలకు మరింత చేరువ చేయడం సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా లేదా రాష్ట్ర స్థాయి కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానిక స్థాయిలోనే సంబంధిత అధికారులకు తమ సమస్యలను వివరించే అవకాశం మండల స్థాయి ప్రజావాణి ద్వారా లభించింది. ÷-రజల నుంచి వచ్చిన వినతులను సంబంధిత శాఖలకు పంపించి, వాటిని పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోనున్నారు. మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి, అధికారుల నుంచి విశేష స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి వినతులు సమర్పించగా, అధికారులు కూడా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేశారు. కొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా 566 మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడి, 5,410 వినతులు స్వీకరించబడ్డాయి.



వేగుచుక్క




## 'మహేంద్రగిరి వారాహి'లో 'బ్రహ్మ'గా బ్రహ్మానందం

దశాబ్దాలుగా తన హాస్యంతో తెలుగు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తున్న లెజెండరీ నటుడు బ్రహ్మానందం, ఇప్పుడు ఓ సరికొత్త అవతారంలో కనిపించబోతున్నారు. ఆయన తన ఇమేజ్‌కు పూర్తి భిన్నమైన, సీరియస్ పాత్రతో ప్రేక్షకులను ఆశ్చర్యపరచనున్నారు. సుమంత్ ప్రధాన పాత్రలో, సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న మైథలాజికల్ అడ్వెంచర్ థ్రిల్లర్ 'మహేంద్రగిరి వారాహి'లో బ్రహ్మానందం ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన పాత్ర పేరు 'బ్రహ్మ'. దీనికి సంబంధించి చిత్రబృందం ఆదివారం ఓ ప్రత్యేక వీడియో గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఈ వీడియోలో బ్రహ్మానందం సాంప్రదాయ వస్త్రధారణలో, ఎంతో భావోద్వేగంతో కనిపిస్తారు. "అమ్మా వారాహి, మా మహేంద్రగిరిని కాపాడు తల్లీ" అంటూ వారాహి అమ్మవారిని ప్రార్థిస్తున్న తీరు ఆకట్టుకుంటోంది. ఈ గ్లింప్స్‌లో ఆయన పాత్రలో హాస్య ఛాయలు ఏమాత్రం కనిపించలేదు. కథలోని దైవిక రహస్యాలతో ముడిపడిన ఓ గంభీరమైన పాత్రలో ఆయన నటిస్తున్నట్లు స్పష్టమవుతోంది.



## రవితేజ ఎనర్జీని మ్యాచ్ చేయడం కష్టం: ప్రియా భవానీ శంకర్

మాస్ మహారాజా రవితేజ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ఇరుముడి'. ఈ సినిమాలో ఆయన సరసన నటి ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తోంది. శివ నిర్వాణ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఆగస్టు 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రియా భవానీ శంకర్ మీడియాతో మాట్లాడుతూ సినిమా విశేషాలను పంచుకుంది. ఈ సినిమాలో తాను కావేరి అనే సాధారణ గృహిణి పాత్రలో కనిపిస్తానని ప్రియా చెప్పింది. "తాగుబోతు భర్త, అల్లరి చేసే కూతురితో సాగే మధ్యతరగతి గృహిణి పాత్ర నాది. ఈ పాత్ర వాస్తవానికి చాలా దగ్గరగా ఉంటుంది. ఇలాంటి పాత్ర చేయడం నాకు ఇదే తొలిసారి" అని ఆమె వివరించింది. 'ఇరుముడి' ఒక యాక్షన్ థ్రిల్లర్ అయినప్పటికీ బలమైన భావోద్వేగాలు ఉంటాయని, ముఖ్యంగా తండ్రీకూతుళ్ల మధ్య ఉండే ఎమోషన్ అందరినీ కదిలిస్తుందని వెల్లడించింది. రవితేజతో పనిచేయడంపై మాట్లాడుతూ.. "రవితేజ ఎనర్జీ అసాధారణం. దాన్ని మ్యాచ్ చేయడం చాలా కష్టం. అయితే ఈ సినిమాలో మీరు మునుపెన్నడూ చూడని ఒక కొత్త రవితేజను చూస్తారు" అని ప్రియా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. దర్శకుడు శివ నిర్వాణ కథను చెప్పిన విధానం, పాత్రలను మలిచిన తీరు తనను ఎంతగానో ఆకట్టుకుందని ఆమె ప్రశంసించింది. ప్రస్తుతం తాను 'దూత 2' సిరీస్ షూటింగ్‌లో పాల్గొంటున్నానని, 'డెమోంటే కాలనీ 3' కూడా విడుదలకు సిద్ధంగా ఉందని తన భవిష్యత్ ప్రాజెక్టుల గురించి ప్రియా భవానీ శంకర్ వెల్లడించింది.

## చుడైల్‌తో భయపెట్టనున్న సన్నీలియోన్

బాలీవుడ్ నటి సన్నీ లియోన్ తన తదుపరి ప్రాజెక్టుల విజయం కోసం దైవ సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం తన భర్త డేనియల్ వెబర్‌తో కలిసి ముంబైలోని ఇస్కాన్ ఆలయాన్ని సందర్శించారు. త్వరలో ప్రారంభం కానున్న తన కొత్త సినిమా షూటింగ్ విజయవంతంగా పూర్తి కావాలని ఆకాంక్షిస్తూ ఆమె ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా సంప్రదాయ దుస్తుల్లో సన్నీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పింక్ కలర్ ఎంబ్రాయిడరీ సల్వార్ సూట్‌లో ఆమె ఎంతో హుందాగా కనిపించారు. ఆమె భర్త డేనియల్ గ్రీన్ షర్ట్, క్రీమ్ ప్యాంట్‌తో కనిపించారు. ప్రస్తుతం సన్నీ లియోన్ ఒకవైపు సినిమాలు, మరోవైపు అంతర్జాతీయ ప్రదర్శనలతో క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు. ఇటీవల ఆమె 'డీజే వరల్డ్ టూర్' పేరుతో ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ప్రదర్శనలు ఇస్తున్నారు. ఈ టూర్‌లో భాగంగా భారత్‌లోని ముంబై, ఢిల్లీ, హైదరాబాద్, కొచ్చి నగరాలతో పాటు థాయ్‌లాండ్, కెనడా, గ్లాస్గో, డబ్లిన్ వంటి అంతర్జాతీయ నగరాల్లోనూ తన ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. త్వరలోనే ఆస్ట్రేలియాలో కూడా ఈ టూర్ జరగనుంది. ఇక సినిమాల విషయానికొస్తే, 'కెన్నడీ' చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్న సన్నీ, ప్రస్తుతం 'చుడైల్' అనే



హారర్ కామెడీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. టీఎల్‌వీ ప్రసాద్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రాహుల్ దేవ్, మందన కరిమి ప్రధాన పాత్రలు పోషించారు. ఉత్తర ప్రదేశ్‌లోని బులంద్‌షహర్ వీధుల్లో తిరిగే ఒక దెయ్యం పాత్రలో సన్నీ కనిపించనుండగా, ఆమెకు పోటీగా మరో అతీతశక్తిగా మందనా కరీమి నటించారు.




## 'మల్లెపూల పల్లకి' మాస్ స్టెప్పులు!

మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు శివ నిర్వాణ కాంబినేషన్‌లో వస్తున్న థ్రిల్లర్ అండ్ డివోషనల్ మూవీ 'ఇరుముడి'. ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉండగా, తాజాగా ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న స్పెషల్ సాంగ్ 'మల్లెపూల పల్లకి' విడుదలైంది. ఆదివారం (ఆగస్టు 16) రాత్రి జరిగిన ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో చిత్ర బృందం ఈ పాటను అధికారికంగా విడుదల చేసింది. ప్రముఖ ప్రైవేట్ ఆల్బమ్ సాంగ్ ఆధారంగా రూపొందిన ఈ పాటకు దప్పు శ్రీను గాత్రం అందించగా, చౌడం శ్రీనివాసరావు (వాసు) సాహిత్యం సమకూర్చారు. ఒరిజినల్ ఫ్లేవర్ మిస్ కాకుండా సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్ కుమార్ అదే ట్యూన్‌ను కంటిన్యూ చేశారు. శేఖర్ మాస్టర్ కంపోజ్ చేసిన ఈ పాటకు రవితేజ తన ఎనర్జిటిక్ మాస్ స్టెప్పులతో అదరగొట్టారు.

## 'ప్రళయ్'గా వస్తున్న రణ్‌వీర్ సింగ్

భారత సినీ చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన 'ధురంధర్: ది రివెంజ్' తర్వాత బాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రణ్‌వీర్ సింగ్ తన




తదుపరి భారీ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించారు. 'ప్రళయ్' పేరుతో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్ఠాత్మక చిత్రం షూటింగ్ ఆదివారం ముంబైలో ప్రారంభమైంది. పోస్ట్-అపోకలిప్టిక్ సర్వైవల్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ సినిమా చిత్రీకరణను ముంబై పరిసర ప్రాంతాల్లోని లైవ్ లొకేషన్లలో నిర్వహిస్తున్నారు. 'స్కామ్ 1992: ది హర్షద్ మెహతా స్టోరీ', 'లూటేరే' వంటి విమర్శకుల ప్రశంసలు పొందిన సిరీస్‌లకు దర్శకత్వం వహించిన జై మెహతా ఈ చిత్రానికి దర్శకుడు. ప్రముఖ దర్శకుడు హన్సల్ మెహతా కుమారుడైన జై, చాలాకాలంగా ఈ కథపై పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్‌కు జోడీగా కాకుండా, ఓ కీలక పాత్రలో 'లోకా' ఫేమ్, మలయాళ నటి కల్యాణి ప్రియదర్శన్ నటిస్తున్నారు. కుప్పకూలుతున్న ప్రపంచంలో మనుగడ, ధైర్యం, విలువైన వాటి కోసం సాగే పోరాటమే ఈ చిత్ర కథాంశం.

## దుల్కర్, రామ్ అండగా నిలిచారు

ప్రముఖ నటి అనుపమ పరమేశ్వరన్ తన సినీ జీవితంలో తనకు అండగా నిలిచే ఇద్దరు హీరోల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె, తాను మనసు బాగోలేనప్పుడు, కష్టకాలంలో ఉన్నప్పుడు తనను ఓదార్చే స్నేహితులు ఇండస్ట్రీలో ఉన్నారని తెలిపారు. వారిలో మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, టాలీవుడ్ హీరో రామ్ పోతినేని ఉన్నారని వెల్లడించారు. తాను బాధలో ఉన్నప్పుడు గుర్తుకొచ్చే మొదటి పేరు దుల్కర్ సల్మాన్‌దేనని అనుపమ అన్నారు. "నేను ఎప్పుడు డల్‌గా ఉన్నా, దుల్కర్ నుంచి నాకు ఒక మెసేజ్ వస్తుంది. నేను బాధలో ఉన్న విషయం ఆయనకు ఎలా తెలుస్తుందో అని ఆశ్చర్యపోతాను. ఆయనతో కాసేపు మాట్లాడితే నా బాధ అంతా మాయమైపోతుంది" అని ఆమె వివరించారు. దుల్కర్ తర్వాత, తాను ఎక్కువగా విశ్వసించే మరో వ్యక్తి టాలీవుడ్ హీరో రామ్ అని అనుపమ తెలిపారు. వీరిద్దరితో ఉన్న స్నేహబంధం తనకెంతో విలువైందని ఆమె పేర్కొన్నారు. గతంలో అనుపమ, దుల్కర్ కలిసి మలయాళ చిత్రం 'జోమోంటే సువిశేషంగళ్'లో నటించిన విషయం తెలిసిందే.





## నిత్యామీనన్ హారర్ ఫాంటసీ

తెలుగు, తమిళం, కన్నడ సినీ పరిశ్రమల్లో తన నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బ్యూటీ నిత్యామీనన్. రీసెంట్‌గా 'తలైవాన్ తలైవి', 'ఇడ్లీ కడై' వంటి చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన ఆమె, చిన్న విరామం తర్వాత ఒక సరికొత్త హారర్ డ్రామాతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈసారి ఒక విభిన్నమైన ఫాంటసీ హారర్ థ్రిల్లర్ సబ్జెక్ట్‌తో ఆమె ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు సమాచారం. 'యామిరుక్కా బయమే' చిత్రంతో వినోదాత్మక హారర్ జోనర్‌లో మంచి విజయాన్ని అందుకున్న దర్శకుడు డీకే ఈ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించనున్నట్లు టాక్. డీకే మార్క్ కామెడీ, సస్పెన్స్ ఎలిమెంట్స్‌కు నిత్యామీనన్ వంటి పవర్‌ఫుల్ నటి తోడవ్వడంతో ఈ చిత్రంపై అంచనాలు భారీగా నెలకొన్నాయి. అయితే ఈ ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ అక్టోబర్‌లో ప్రారంభం కానుండగా, వచ్చే ఏడాది సమ్మర్ రేసులో థియేటర్లలోకి తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట.

## శ్రీనిధికి లక్కీ చాన్స్

కేజీఎఫ్' సినిమాతో దేశమంతటా గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శ్రీనిధి శెట్టి. 'కేజీఎఫ్ 2' తర్వాత వేరే భాషల్లో బిజీగా మారిన ఆమె, తమిళం, తెలుగు భాషల్లో పలు హిట్ సినిమాల్లో నటించి మెప్పించారు. అతి తక్కువ సమయంలోనే స్టార్స్ సరసన నటించి క్రేజీ హీరోయిన్‌గా మారారు. ప్రస్తుతం తెలుగులో వెంకటేష్ – త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రాబోతున్న 'ఆదర్శ కుటుంబం' చిత్రంతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఇలా వేరే భాషల్లో వరస ఆఫర్లు పొందుతున్న సమయంలో, శ్రీనిధి శెట్టికి మళ్లీ కన్నడలో ఓ లక్కీ చాన్స్ దక్కినట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి. . తాజా సమాచారం ప్రకారం.. దర్శకుడు అనుప్ భండారి తెరకెక్కిస్తున్న కొత్త ప్రాజెక్ట్ ద్వారా ఆమె మళ్లీ కన్నడ ప్రేక్షకులను పలకరించబోతున్నారట. శ్రీనిధి రీ-ఎంట్రీతో ఈ సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. దర్శకుడు అనుప్ భండారి, తన సోదరుడు నిరూప్ భండారితో కలిసి ఈ కొత్త సినిమాను మొదలుపెట్టినట్లు టాక్. ఇందులో హీరోయిన్‌గా శ్రీనిధి శెట్టిని ఎంపిక చేయగా.. ఇప్పటికే కర్ణాటకలోని కుమ్టా ప్రాంతంలో ఈ సినిమా షూటింగ్ కూడా మొదలైందట. శ్రీనిధి శెట్టి 'కేజీఎఫ్' తర్వాత ఇక అనుప్ భండారి, నిరూప్ భండారి కలయికలో వస్తున్న నాలుగో సినిమా ఇది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'రంగీతరంగ', 'రాజరథ', 'విక్రాంత్ రోణా' చిత్రాలు ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి.

